బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో అనాథాశ్రయంలో అన్నదానం

నల్లగొండ రూరల్ : అనాథాశ్రమంలో అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున

నల్లగొండ రూరల్, డిసెంబర్ 16: తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆవరణలో కేక్ కట్ చేశారు. అనంతరం పానగల్‌లోని చారుమతి చైల్డ్‌కేర్ అనాథాశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. అంతకుముందు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాలలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేశ్, దొడ్డి రమేశ్, మహేశ్, రాజన్, శంకర్, అరుణ్, సైదులు, నరేశ్, రమేశ్, ఎల్లప్ప, సోమప్ప పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, అక్కెనపెల్లి శ్రీరాములు, దాసరి వెంకన్న, మెట్టు నగేశ్, గోదల సురేశ్ రెడ్డి, నిమ్మల సురేశ్‌గౌడ్, రాపాక రాజు, బీసు రవిగౌడ్, మాగి రవి, దొనకొండ అంజయ్య, అంకర్ల పున్నమినాగులు, నిమ్మల సాయి బాబ, కమలాకర్, నాగరాజు పాల్గొన్నారు.

అంగడి స్థలంలో యజ్ఞం నిర్వహణకు అనుమతించాలని ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న మాలధారులు, పట్టణ పెద్దలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 : మండల కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో హనుమాన్ యజ్ఞం నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ స్థానిక బస్టాండ్ ఆవరణలో అయ్యప్ప, ఆంజనేయ మాలధారులు, స్థానికులు ధర్నా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోడ్డు పైనే బైఠాయించారు. రోడ్డు పైనే మధ్యాహ్న భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. పట్టణంలోని దుకాణాల యజమానులు బంద్ పాటించి మాలధారులకు సంఘీభావం తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నార్కట్‌పల్లి బంద్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎంపీడీఓ ఉమేశ్ ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. జిల్లా అధికారులతో మాట్లాడి అంగడి స్థలంలో యజ్ఞం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, మాలధారులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష

విజేతలకు బహుమతులు అందిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, డిసెంబర్ 16: తెలంగాణ మ్యాథ్స్ ఫోరం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సోమవారం జిల్లా కేంద్రంలోని డైట్‌లో జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. అనంతరం విజేతలకు డీఈఓ బి.భిక్షపతి బహుమతులను అందించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గణిత ఫోరం అధ్యక్షుడు అద్దంకి సునీల్, ప్రధాన కార్యదిర్శ కొరివి కృష్ణ, కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

7వ రోజు కొనసాగిన సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

రామగిరి, డిసెంబర్ 16: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 7వ రోజు కొనసాగింది. వివిధ సంఘాల నాయకులు ఉద్యోగులకు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

చార్జీలు పెంచాలని హాస్టల్ కుకింగ్స్ నిర్వాహకుల వినతి

కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రం చూపుతున్న నిర్వాహకులు

నల్లగొండ, డిసెంబర్ 16: వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచిన ప్రభుత్వం విద్యార్థులకు వంట చేసి పెడుతున్న తమ చార్జీలు కూడా పెంచాలని కోరుతూ సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడంతో పాటు వసతి గృహ విద్యార్థుల మెనూలో మార్పు చేసిందని, దాంతో వంట చేసే వారిపై అదనపు భారం పడుతుందని తెలిపారు. గతంలో ఉన్న మెనూ ప్రకారం ఏడున్నర రూపాయల ఇచ్చారని, ప్రస్తుతం మెనూ పెరగటంతో వంట సిబ్బందిని పెంచడంతో పాటు గ్యాస్‌కు అదనంగా ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని తమ చార్జీలు పెంచాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగేందర్, రమేశ్, భిక్షం, సత్తయ్య, జగదీశ్వర్, సాగర్, నరేశ్ ఉన్నారు.

దేవరకొండ ఖిలాను పర్యాటక కేంద్రంగా మార్చాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, డిసెంబర్ 16: దేవరకొండ ఖిలాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరారు. 13వ శతాబ్దంలో ఈ ఖిలా అత్యంత సుందరంగా, శత్రు దుర్భేద్యంగా నిర్మించినట్లు చెప్పారు. ఖిలాను పర్యాటక కేంద్రంగా మార్చితే నాగార్జునసాగర్, శ్రీశైలం వెళ్లే యాత్రికులు దేవరకొండకు సైతం వస్తారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

నటినటులు కావలెను
షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటినటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-339880

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

- జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, డిసెంబర్ 16: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తేవాలని కోరారు. జిల్లా క్రీడల, యువజన శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంలో సీఎం కప్ క్రీడపోటీలు ఈ నెల 21 వరకు కొనసాగుతాయన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, విద్యావేత్త ఎంవీ.గోనారెడ్డి, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి విమల, పీఈటీలు, పీడీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

నల్లగొండ : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వాటిని ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేసి పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విందులు ఏర్పాటు చేయాలని, ఇందుకు గానూ ఆర్డీఓలు, తాసీల్దార్లు బాధ్యత తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్వో అమరేందర్, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దవూర, డిసెంబర్ 16: బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పెద్దవూర వద్ద సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్ఐ వీర బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఏనెమీదిగూడేనికి చెందిన ఎరుకల గోపయ్య(55), కొమ్మగోని మల్లయ్యలో కలిసి టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై పెద్దవూరకు బయల్దేరారు. కొండమల్లేపల్లికి పశువుల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనం టీవీఎస్ ఎక్స్‌ఎల్‌ను ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోపయ్య, మల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గోపయ్య మృతిచెందాడు. మల్లయ్య పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గోపయ్య భార్య ఫిర్యాదు మేరకు బొలెరో డ్రైవర్ సూర్యాపేట జిల్లా చిలుకూరు గ్రామానికి చెందిన వెనుకల్లు సాయికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

వైన్స్‌లో చోరీ

కొండమల్లేపల్లి, డిసెంబర్ 16 : మండల కేంద్రంలోని హైదరబాద్ రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మి వైన్స్ షాపులో సోమవారం తెల్లవారుజామున దొంగలు పడి నగదు, మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. వైన్స్ సిబ్బంది ఆదివారం రాత్రి దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం వచ్చి చూడగా దుకాణం వెనుక ఉన్న ఇనుప తలుపులు తెరిచి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు తలుపును తెరిచి సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌తో పాటు రూ.10 వేల నగదు, రూ.30 వేల విలువైన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

మునుగోడు, డిసెంబర్16 : మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం మండల కేంద్రంలో ట్రాన్స్‌కో ఏఈకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇండ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వేరే ప్రాంతానికి మార్చాలని కోరారు. కార్యక్రమంలో కట్టా లింగస్వామి, వరికుప్పల ముత్యాలు, జిల్లపల్లి యాదయ్య, పగిళ్ల మధు, యాదయ్య పాల్గొన్నారు.

నాలుగు రోజుల పాటు ఏపీజీవీబీ సేవలకు అంతరాయం : మేనేజర్

దామరచర్ల, డిసెంబర్ 16: రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనం చేస్తున్నారని, దాంతో ఏపీజీవీబీ బ్యాంకులో నాలుగు రోజుల పాటు బ్యాంక్ సేవలకు అంతరాయం కలుగుతుందని బ్యాంక్ దామరచర్ల బ్రాంచ్ మేనేజర్ ఉపేంద్రబాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు బ్యాంకుల విలీన ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. విభజన ప్రక్రియలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంకింగ్ సేవలు, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం, ఖాతాదారుల సేవా కేంద్రాలు, ఫోన్‌ఫే, గూగుల్‌పే సేవలు పనిచేయవన్నారు. ఖాతాదారులు అత్యవసర లావాదేవీలను ఈ నెల 27లోపు పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడటౌన్, డిసెంబర్16: ఆరు నెలలుగా ఇసుక ఆన్‌లైన్ బంద్ కావడంతో ఇసుక విక్రయదారులు అధిక ధరలకు అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా కో-కన్వీనర్ రతన్‌సింగ్ నాయక్ సోమవారం సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఇసుకను అధిక ధరలకు విక్రయించడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ సైదానాయక్, మస్తానాయక్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులు

నల్లగొండ సిటీ : అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచులు వెళ్తున్నారనే సమాచారంతో ఆదివారం అర్ధరాత్రి కనగల్ మండల మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండలంలోని దోరేపల్లి మాజీ సర్పంచ్ అయితగోని యాదయ్య మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబధించిన పెండింగ్ బిల్లులను చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, తమ గోడు చెప్పుకుందామనుకుంటే పోలీసులు అర్ధరాత్రి ఇండ్లపై పడి తమను బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య, పగిళ్ల యాదయ్య, జొరేశి క్రాంతి శ్రీనివాస్, ఆదిమల్ల లింగయ్య, పుల్కరం మారయ్య, ఎంపల్ల సైదులు, వంగాల భాస్కర్‌రెడ్డి, చెన్నగోని రామచంద్రం, బండమీది రాము ఉన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే అనుమానంతో మండలంలోని మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి పూచికత్తుపై వదిలిపెట్టారు. అరెస్టు అయిన వారిలో పాక మౌనికాయాదయ్య, బోడ నర్సయ్య, మెట్టు నగేశ్, చెలకాని రజితాకొమరయ్య ఉన్నారు.

సత్యనారాయణకు వేదిక్ జ్యోతిష్ ఎక్స్‌లెన్స్ అవార్డు

అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

మిర్యాలగూడటౌన్, డిసెంబర్16: ఇంటర్నేషనల్ వేదిక్ అస్ట్రాలజీ ఫెడరేషన్ వారు మిర్యాలగూడ పట్టణానికి చెందిన వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణకు వేదిక్ జ్యోతిష్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందించారు. సోమవారం వారణాసిలో జరిగిన వేదిక్ కాన్ఫరెన్స్‌లో ఆయన అవార్డును అందుకున్నారు. అనేక మంది మఠాధిపతులు, పీఠాధిపతులు పాల్గొన్న కార్యక్రమంలో తానూ పాల్గొని అవార్డు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఈ సందర్భంగా సత్యనారాయణ తెలిపారు.

విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

- ఎంఈఓ బాలూ నాయక్

మాట్లాడుతున్న ఎంఈఓ బాలూనాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 16: విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవడం ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని ఎంఈఓ లావూరి బాలూనాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డివిజన్ పరిధిలోని 10 మండలాల నుంచి 80 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, టీఎంఎఫ్ డివిజన్ బాధ్యులు సైదిరెడ్డి, శ్రీశైలం, తావురియా స్వామి, జ్యోతి, సైదులు, బాలు పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, డిసెంబర్ 16 : పట్టణంలోని 33/11కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ హనుమాన్‌పేట ఫీడర్‌కింద రోడ్డు వైడెండింగ్ పనులు జరుగుతున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రవీందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్, కాకతీయ స్కూల్ వీధి, వర్షిత ఆస్పత్రి వీధి, సినాప్స్ కళాశాల వీధి, మధు ఆస్పత్రి వీధి నుంచి జనతా బుక్‌స్టాల్ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి :ఎంసీపీఐయూ


సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 16: కేంద్ర ప్రభుత్వం కార్మికులకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర ర్యాదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తున్నారని, దీనివల్ల లక్షలాది మంది కార్మికులు అసంఘటిత రంగంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా మార్చి పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు ధీరావత్ మోహన్‌నాయక్, వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తన

రామగిరి, డిసెంబర్ 16: అన్నమాచార్య సంకీర్తనా ప్రచార సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నల్లగొండలోని రామగిరి సీతారామచంద్ర స్వామి ఆలయ కళావేదికపై నిర్వహించిన సంకీర్తన గానం అలరించింది. ప్రముఖ గాయని ఎ.సీతాగాయత్రి ఆలపించిన గీతాలు స్థానికులను ఆకుట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పురుషోత్తమాచార్యులు, స్థానికులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నాయకులు

మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్‌ఎస్ నాయకులు దేవరకొండ నరేశ్, జానయ్యయాదవ్

కట్టంగూర్/ శాలిగౌరారం, డిసెంబర్ 16 : బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సోమవారం బీఆర్‌ఎస్ కట్టంగూర్ మండల నాయకుడు దేవరకొండ నరేశ్, శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నూక జానయ్యయాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కేసీఆర్ తమకు సూచించినట్లు వారు తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం : ఎస్పీ

బాధితులనుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

నల్లగొండ సిటీ, డిసెంబర్ 16 : పోలీస్ గ్రీవెన్స్‌కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం అందుతుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా జిలాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 30 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు పామనుగుండ్ల విద్యార్థి

కట్టంగూర్, డిసెంబర్ 16 : మండలంలోని పామనుగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఉప్పలపల్లి సన్ని రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు ఎంపికయ్యాడు. సోమవారం నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత పోటీల్లో పాల్గొన్న సన్ని ప్రథమస్థానం సాధించాడు. డీఈఓ బొల్లారం భిక్షపతి సన్నికి ప్రశంసా పత్రం, ప్రోత్సాహక బహుమతి అందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

గుర్రంపోడ్, డిసెంబర్16: రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు గుర్రంపోడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను, పీఈటీ సత్యనారాయణను ఆమె అభినందించి మాట్లాడారు. ఈ నెల 14న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదూరు జూనియర్ కళాశాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ -19 జిల్లాస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన బాల, బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఎంఆర్‌సీ భవనానికి తాళం

- సమ్మెలో సమగ్రశిక్ష ఉద్యోగులు

తాళం వేసిఉన్న ఎంఆర్‌సీ కార్యాలయం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 : విద్యాశాఖలో ముఖ్యమైన పనులను నిర్వహించే సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనానికి తాళం పడింది. తమ డిమాండ్ల సాధనకు ఉద్యోగులు వారం రోజులుగా జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్నారు. ఎంఆర్‌సీ కార్యాలయంలో పని చేస్తున్న సీఆర్‌సీ, ఐఆర్‌సీలు కూడా సమ్మెలో పాల్గొన్నారు. దాంతో కార్యాలయంలో సిబ్బంది లేక పోవడంతో మూత పడింది.

లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి

నల్లగొండ, డిసెంబర్ 16: గతంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను స్వాధీనం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఆవరణలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. 2017లో అప్పటి ప్రభుత్వం ఇండ్లు లేని వారిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో 552 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి అర్హులైన వారికి కేటాయించిందని తెలిపారు. వాటిని లబ్ధిదారులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంతో ప్రస్తుతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలు అద్దె ఇండ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇండ్లు కేటాయించి ఆర్థికభారం తప్పించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు ఎండీ సలీం, తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి, నర్సింహ, అవుట రవీందర్, మధుసూదన్, నాగరాజు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంట్లోని సామగ్రి

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 16: ప్రమాదవశాత్తు మంటలంటుకొని పూరిల్లు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెదమాం సైదులు కుటుంబ సభ్యులు కూలి పనులు చేసేందుకు వెళ్లారు. సాయంత్రం ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఇంటితో పాటు ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయాయని, రూ.2లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.

సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లో బకల్వాడీ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడటౌన్, డిసెంబర్16: ఇటీవల సైంటిస్ట్ అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పట్టణంలోని బకల్వాడీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి తెలిపారు. దేశంలో పేదరికానికి కారణాలు, పరిష్కారాలు అనే అంశంపై పదో తరగతి విద్యార్థులు వెన్నెల, అశ్విని, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సుధీర్, మేఘన, అంజలి ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రచయిత అల్లం రాజయ్య విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.